

# ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి





మధిర : ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్, స్ట్రాంగ్‌రూం పరిశీలిస్తున్న కలెక్టర్, మధిర టౌన్ : ఓటు నమోదు శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్

మధిర, నవంబర్ 1: ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. బుధవారం ఆయన మధిర పట్టణ ఆర్వోబీపై పాఠశాల, కళాశాలల విద్యార్థులచే ఓటరు అవగాహనపై చేపట్టిన వాల్ పెయింటింగ్స్‌ను పరిశీలించి మాట్లాడారు. ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులను చైతన్యపరిచి, ప్రతి విద్యార్థి తమ కుటుంబం, స్నేహితులు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. అందరికీ రాజ్యాంగం ప్రకారం సమాన స్వేచ్ఛ, హక్కులు ఉంటాయని, సీ విజిల్‌యాప్ ద్వారా అధికారులు దృష్టికి తేవాలన్నారు. నైతికతతో ఓటు వేసి సామాజిక బాధ్యతను మరవకూడదని తెలిపారు. అనంతరం మధిర టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో పీవోలకు, ఏపీవోలకు నిర్వహిస్తున్న ట్రైనింగ్‌ను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

మధిరటౌన్, నవంబర్ 1: ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. స్థానిక టీవీఎం పాఠశాలలో పీవో, ఏపీవోల ఎన్నికల శిక్షణ తరగతులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం మోడల్ ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జీ.గణేశ్, ఎంపీడీవో సిలార్‌సాహెబ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్‌రూం వద్ద పటిష్ట బందోబస్తు

మధిర, నవంబర్ 1: ఈవీఎం స్ట్రాంగ్‌రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. మధిర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ ఈవీఎం స్ట్రాంగ్ రూంను బుధవారం ఆయన సందర్శించి స్ట్రాంగ్‌రూం సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలించి మాట్లాడారు. తహసీల్దార్ ప్రతిరోజూ స్ట్రాంగ్‌రూంను సందర్శించాలన్నారు. కళాశాల ఆవరణలో గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సిలార్‌సాహెబ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, సీఐ వసంత్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, నవంబర్ 1 : కల్లూరులో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలంతా వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభకు సహకరించిన పోలీసు అధికారులకు, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు.

## పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

చింతకాని, నవంబర్ 1 : ఈ నెల 3న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి విద్యార్థి సామర్థ్యాల సాధన పరీక్ష(సీస్)ను ఎంపిక చేయబడిన పాఠశాలల్లో పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో మోదుగు శ్యాంసన్, నోడల్ అధికారి వీ శ్రీనివాసరావు తెలిపారు. చింతకాని ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎంలు, పరీక్ష నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు భాగవతుల వెంకటేశ్వరశర్మ, కే వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్రీనివాసరావు, హెచ్ఎంలు, పరీక్షా పరిశీలకులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెనుబల్లి, నవంబర్ 1 : వీఎం.బంజరు సోమ్లా నాయక్‌తండాకు చెందిన ఇస్లావత్ రాంబాబు (40) అనే కౌలు రైతు పొలంలో మోటారు వేసేందుకు వెళ్లి మోటారు ఆన్‌చేస్తున్న సమయంలో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతను ఓ రైతు వద్ద రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాంబాబు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధిర గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

- అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి కమల్‌రాజు
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబా కోటేశ్వరరావు



మాట్లాడుతున్న కొండబాల కోటేశ్వరరావు

ఎర్రుపాలెం, నవంబర్ 1: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మధిర గడ్డపై గులాబి జెండా ఎగురవేస్తామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. ఎర్రుపాలెం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరి నోట హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అనే మాట వినబడుతున్నదన్నారు. సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, జిల్లాలో 10కు 10 సీట్లు బీఆర్ఎస్ గెలుపొందడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చే హామీలకు ప్రజల్లో విలువ, నమ్మకం ఉన్నాయని, కేసీఆర్ మాట ఇస్తే కట్టుబడి ఉండే వ్యక్తి అన్నారు. నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్‌గా లింగాల కమల్‌రాజు ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలు తెలుసుకుని తీర్చడమే కాకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. అనంతరం మండల స్థాయి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎర్రుపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్‌అహ్మద్ ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, అప్పారావు, మస్తాన్‌వలీ, రామకోటేశ్వరరావు, బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, బాబుసాహేబ్, మూల్పూరి శ్రీనివాసరావు, శిరీష, కృష్ణారావు, మదన్మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పురుషోత్తంరాజు, చిట్టిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రవి, పవన్, భాస్కర్, కిషోర్‌బాబు, బ్రాహ్మరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న కొండబాల

చింతకాని, నవంబర్ 1 ః మధిరలో అసెంబ్లీ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కొటేశ్వరరావు అన్నారు. బుధవారం ఇక్కడ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని విజయ శిఖరాలకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తపై ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను పల్లెల్లోని ఓటర్లకు నాయకులు వివరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, పర్చగాని తిరుపతి కిశోర్, మంకెన రమేశ్, కోపూరి పూర్ణయ్య, సర్పంచ్ బండి సుభద్ర, బండి తిరపయ్య, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే మధిర పట్టణాభివృద్ధి





మధిర టౌన్ : 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, నాయకులు, కార్యకర్తలు

ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల

మధిరటౌన్, నవంబర్1: తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మధిర పట్టణాభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పల్లపోతుల వెంకటేశ్వరావు, అరిగె శ్రీనివాసరావు, బిక్కి ప్రసాద్, కౌన్సిలర్లు ఇక్బాల్, అప్పారావు, మాధురి, మాధవి, శీలం విద్యాలత, ఇందిర, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమల్‌రాజు గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

బోనకల్లు, నవంబర్1: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు కోరారు. బుధవారం రాత్రి మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ అందజేసి ప్రస్తుతం అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొనకంచి నాగరాజు, తన్నీరు పుల్లారావు, బోయినపల్లి చంటి, తన్నీరు హనుమంతరావు, రవి, కిశోర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 1 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అన్ని అంశాలను ఓటర్లకు వివరించాలని బీఆర్ఎస్ చింతకాని మండల నాయకులు కురుగంట్ల రవీందర్‌రెడ్డి బుధవారం అన్నారు. రామకృష్ణాపురం గ్రామంలో మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపు కాంక్షిస్తూ చేపట్టిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. మండలంలో పలు గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్1: మండలంలో బీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : రామన్నపాలెంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం




బోనకల్లు : చొప్పకట్లపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, చింతకాని : ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు